



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 15 సెప్టెంబర్ 2025 : పేజీలు 9


## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి ప్రదాత

- బోడుప్పల్లో 343వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల
- మేధస్సు ఎవడి సొంతం కాదు
- బడుగు,బలహీన వర్గాలు చైతన్యం కావాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య



**మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 14:** భావితరాలకు స్ఫూర్తి ప్రదాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలుస్తారని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 343వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ మేధస్సును, తన జీవితాన్ని భారతీయుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దార పోసిన మహనీయుడని కొనియాడారు.1919లో బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత, పీడిత,బడుగు, బలహీన వర్గాలు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితిని, నాటి బ్రిటిష్ ప్రభుత్వం గుండె కరిగేలా సభికులు మంత్రముగ్ధులయ్యే మిగతా 3లో

## మాస్టర్ ప్లాన్ రోడ్లు ? అడ్డగోలుగా అక్రమాలు

- కీసర మండలంలో అధికారుల కళ్ళెదుటే అక్రమ నిర్మాణాలు
- "మాస్టర్ ప్లాన్ రోడ్లను కాపాడండి -ప్రజల విజ్ఞప్తి"
- "ఫిర్యాదులు - కథనాలు ఉన్నా ఎందుకు చర్యలు లేవు?"
- జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి



హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో చీర్యాల రెవెన్యూలో.. వదిలిన రోడ్డులో అక్రమ నిర్మాణం



చీర్యాల రెవెన్యూలో మాస్టర్ ప్లాన్ రోడ్డులో అక్రమ నిర్మాణం...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,14) :** హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో రిజర్వ్ చేసిన రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. రేపటి అవసరాల కోసం ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మాస్టర్ ప్లాన్‌లో వదిలిన రహదారి మార్గాలను కొందరు వ్యక్తులు స్వార్థపూర్వకంగా అధికారులను మచ్చిక చేసుకొని నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.కీసర మండలంలోని చీర్యాల రెవెన్యూ సర్వే నంబర్ 110, కీసర రెవెన్యూ సర్వే నంబర్ 47లో మాస్టర్ ప్లాన్‌లో రిజర్వ్ చేసిన రోడ్లను కొందరు వ్యక్తులు అక్రమంగా అనుమతులు లేకుం డా కన్వెన్షన్‌లు, భవనాలు నిర్మిస్తున్నారు. మిగతా 3లో

## రోడ్డుపైనే సంత... ప్రజలకు తప్పని తిప్పలు



మండల కేంద్రంలోకి వెళ్లే రోడ్డుకు ఇరుపైపూలా కూర్చున్న కూరగాయల అమ్మకందారులు

**కొందుర్గు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 14):** మండల కేంద్రంలోకి వెళ్లే ప్రధాన రోడ్డుపైనే సంతను నిర్వహిస్తుండడంతో, సంతకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వివరాల్లోకి వెళితే... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన సౌలభ్యం కోసం నూతన మండలాల వ్యవస్థను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా 1985లో కొందుర్గును నూతన మండలంగా ఏర్పాటు చేశారు. నూతన మండలంగా కొందుర్గు ఏర్పాటు కావడంతో 1987లో మండల కేంద్రంలోని శివాలయం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. షాద్‌నగర్, సర్ధార్‌నగర్ ల తరువాత కొందుర్గులో మార్కెట్ కావడంతో, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తాము పండించిన పంటలను అమ్ముకునేందుకు వీలు కలిగింది. కొన్ని సంవత్సరాల పాటు కొనసాగిన మార్కెట్‌ను ఆ తరువాత బంద్ చేశారు. ఆ తరువాత 2019లో కొందుర్గు మండల కేంద్రంలో కూరగాయల సంతను మండల కేంద్రంలోకి వెళ్లే రహదారిలో ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో సంత ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే సంతను కొనసాగిస్తున్నారు. దీంతో మండల కేంద్రం రైతులతో పాటు చుట్టు ప్రక్కల ఉన్న గంగన్నగూడ, విశ్వనాథ్‌పూర్, తంగళ్లపల్లి, వెంకిర్యాల, రాంచంద్రాపూర్, పులుసుమామిడి, మహాదేవ్‌పూర్, శ్రీరంగాపూర్, చిన్న ఎల్కిచర్ల, ఉమ్మెంత్యాల, లాలాపేట్ గ్రామాల్లో కూరగాయల పండించే రైతులు కొందుర్గు మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతకు వస్తుండడంతో తాజా కూరగాయలు తక్కువ ధరకే ప్రజలకు దొరుకుతున్నాయి. మండల కేంద్రంలోకి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కూరగాయల అమ్మేవారు కూర్చుంటుండడంతో రోడ్డు కాస్తా ఇరుకుగా మారుతుంది. రోడ్డు పైనే సంత కొనసాగుతుండడంతో కూరగాయలు తీసుకొని వచ్చేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే సంతకు మండలంలోని వివిధ గ్రామాలనుంచి ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో మిగతా 2లో



## అక్రమ నిర్మాణాలకు అడ్డగా తూము కుంట...

- టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- అదనపు కలెక్టర్ జోక్యం చేసుకోవాలి : స్థానిక ప్రజలు



అనుమతులు లేని అక్రమ నిర్మాణ షెడ్...



మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 14):** సాధారణ పౌరుడు చిన్న ఇల్లు కట్టుకోవాలన్నా సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు, బడాబాబులు అక్రమంగా నిర్మిస్తున్న భారీ కట్టడాలపై మాత్రం కన్నెత్తి చూడకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది.తూముకుంట మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని మిగతా 3లో



# రోడ్డుపైనే సంత... ప్రజలకు తప్పని తిప్పలు

మొదటిపేజీ తరువాయి...

రద్దీ విపరీతంగా పెరుగుతుంది. దీనికి తోడు కూరగాయలు అమ్మేవారు మండల కేంద్రంలోని రహదారితో పాటు షాద్‌నగర్–పరిగి మెయిన్ రోడ్డు వరకు కూర్చుండడంతో, మెయిన్ రోడ్డులో ప్రతి ఆదివారం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం కావడంతో, మండల కేంద్రంలోని పరిశ్రమల్లో, చిన్న ఎల్కిచర్ల, లాల్‌పహాడ్ గ్రామాల్లోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వారం పాటు కావలసిన కూర గాయలు కొనెందుకు వస్తుండడంతో, ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంతకు వస్తున్న ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, సంతను విశాలమైన స్థలంలోకి మార్చాలని గత రెండు నెలల క్రితం ఎంపివో విజయకుమార్ పాల్, పంచాయితి కార్యదర్శి సురేఖ మండల కేంద్ర వాసులతో సమావేశాన్ని నిర్వహించారు. సంతను ప్రస్తుతం నిర్వహిస్తున్న స్థలంలో కాకుండా, మరో చోట ఏర్పాటు చేయాలని కొంత మంది కోరారు. ప్రస్తుతం ఉన్న స్థలంలోనే కొనసాగించాలని మరి కొంత మంది కోరారు. సంతను ప్రస్తుతం నిర్వహిస్తున్న రోడ్డు పక్కన ఉన్న శ్రీలక్ష్మీ నర్సింహ్మస్వామి దేవాలయం స్థలంలో నిర్వహించాలని, దేవాదాయ శాఖ అధికారులు కోరారు. ఇందు కోసం మండల కేంద్ర వాసులు ఒప్పుకోలేదు. దీంతో సంతను విశాలమైన మరో చోట ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి రాకపోవడంతో, సమావేశాన్ని అర్థాంతరంగా ముగించారు. సంతను విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బందులు తప్పించాలనే ఆలోచనతో కాకుండా, ఎవరి పంతాలకు వారు పోవడంతో, ప్రస్తుతం నిర్వహిస్తున్న స్థలంలోనే సంతను కొనసాగిస్తున్నారు. మరోసారి అధికారులు, మండల కేంద్ర వాసులు సమావేశాన్ని నిర్వహించుకోని సంతను విశాలమైన స్థలంలోకి మార్చాలని మండల కేంద్రవాసులతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు




**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** జల్ పల్లి మున్సిపాలిటీలో ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. జల్ పల్లి మున్సిపాలిటీలోని షాహిన్ నగర్, తూర్ కాలనీ, సాదత్ నగర్ నుండి పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా వరకు రెండు ర్యాలీలను విజయవంతంగా నిర్వహించామని జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. కాజా గరీబ్ నవాజ్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మిర్జా షాకీర్ బేగ్ నేతృత్వంలో కమిటీ సభ్యులు స్థానిక ప్రజలతో కలిసి ఒక ర్యాలిని నిర్వహించడం జరిగిందన్నారు. రెండో ర్యాలీని బిఆర్ఎస్ నాయకులు ఫైసల్ ఖాన్, అజీమ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారని అన్నారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ నాయకులు ఆరిఫ్ అలీ, మొహమ్మద్ సలీంతో పాటు వేలాది మంది స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్ఫుద్దీన్ హమేద్ మాట్లాడుతూ. మిలాద్ ఉన్ నబి సందర్భంగా షాహినగర్, తూర్ కాలనీ, సాదత్ నగర్ నుండి పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా వరకు ర్యాలీని అత్యంత వైభవంగా, శాంతియుతంగా నిర్వహించామన్నారు. మొహమ్మద్ ప్రవక్త జీవితం ముస్లింలకు దయ, న్యాయం, సామరస్యం యొక్క సందేశాన్ని అందిస్తుందని అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలందరికీ ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సహకరించిన పోలీస్ అధికారులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సగర సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

## సగర సంఘం ఆధ్వర్యంలో నూతన మహిళ కమిటీ ఏర్పాటు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** సగర సంఘం అభివృద్ధికి మహిళలు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర సగర మహిళ సంఘం ఆధ్వర్యంలో నూతన మహిళ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మహిళ సగర సంఘం అధ్యక్షురాలిగా సంగిశెట్టి శశికళ, ప్రధాన కార్యదర్శిగా అత్తినారపు రాధ, కోశాధికారిగా పెబ్బేటి హారిక, ఉపాధ్యక్షురాలిగా పెబ్బేటి మీనా ఎన్నికయ్యారని అన్నారు.

ఈ నెల 24న ట్యాంక్ బండ్ పై సగర సంఘం ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర మహిళ సంఘం అధ్యక్షురాలు గండ్ల స్రవంతి, ప్రధాన కార్యదర్శి అత్తినారపు విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్, జల్ పల్లి, శ్రీరామ కాలనీ సగర సంఘం అధ్యక్షులు ఆవుల బీచుపల్లి, ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి లింగస్వామి, కోశాధికారి చీర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీశైలం, సభ్యులు తిరుపతయ్య, నాగేష్, కురుమూర్తి, నిరంజన్, శాంతయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ వాదియే ముస్తఫాలో ముస్లింలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మిలాద్ ఉన్ నబి పండుగను శాంతియుతంగా, ప్రేమతో నిర్వహించేలా మహమ్మద్ ప్రవక్త సందేశం అందించారన్నారు. ఈ మేరకు ఆదివారం మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని పేద ముస్లింలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

# పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి :కేఎల్ఆర్



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** పేదలకు అప్పన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగ పడుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలానికి చెందిన దుర్గడ్ సంగ్రం అనే వ్యక్తి అనారోగ్య కారణాల వల్ల చికిత్స పొందుతూ స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ద్వారా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ. 2,50000 చెక్కును ఆదివారం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. ఆపత్కాలంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అనేక నిధులు అందించి వారికి అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, తదితరులు ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్




**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 14):** పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల బోధన ఫీజులు, ఉపకారం వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి తెలంగాణలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ) మరియు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ (ఫతీ) వృత్తి విద్యా కళాశాలలు చేపట్టనున్న కళాశాలల బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, ఇప్పుడు 2025–26 విద్యా సంవత్సరానికి 1000 కోట్ల అదనపు ఫీజులు అవసరం పడుతుందన్నారు. ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దసరా పండగ లోపే విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అర్బన్ ఫైనాన్స్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం అభిమానులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగాయి. చల్లా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మహేశ్వర నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణా నాయక్,నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే కుమార్, కందుకూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీష్, కందుకూరు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడిల అనిల్, సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్లు ? అడ్డగోలుగా అక్రమాలు

మొదటిపేజీ తరువాయి...

**ప్రజల్లో ఆగ్రహం**

ప్రభుత్వం భవిష్యత్ రహదారి సౌకర్యాల కోసం వదిలిన భూములను ఇలా అక్రమ నిర్మాణాలు చేయడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. రాబోయే రోజుల్లో రోడ్డు విస్తరణకు పూర్తిగా ఆటంకం కలగబోతుందనే భయాందోళనలు నెలకొన్నాయి. “అక్రమ నిర్మాణాలను అధికారులకు కని పించడం లేదా? లేక కనిపించినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం**

హెచ్ఎండీఏ, రెవెన్యూ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగాల కళ్ళెదుటే ఈ అక్రమాలు కొనసాగుతుండటం అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే భావన కలుగుతోంది. ఇప్పటికే ఈ అక్రమాలపై వివిధ వార్త పత్రికలలో కథనాలు వచ్చినా, జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సైతం ప్రజలు ఫిర్యాదులు చేసినా, చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తుండటం మరింత అనుమానాలకు తావిస్తోంది. అసలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? దానికి కారణాలేంటో వారికే తెలియాలి అంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల విజ్ఞప్తి:**

“మాస్టర్ ప్లాన్‌లోని రోడ్లను కాపాడకపోతే ఆ మార్గం గుండా ఉన్న స్థలాలలో ఇబ్బంది ఏర్పడుతుంది, రవాణాకు ప్రజల అవసరాల కోసం వదిలిన మార్గాలను ఇలా అక్రమంగా నిర్మాణం చేయడం నేరం. వెంటనే కూల్చివేసి రోడ్లను రక్షించాలి” అని చీర్యాల, కీసర గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**కలెక్టర్, హెచ్ఎం డీఏ తక్షణ జోక్యం కావాలి:**

ఈ అక్రమ నిర్మాణాలపై కలెక్టర్, హెచ్ఎండిఏ కమిషనర్, ఆర్డీఓ, కీసర తహసీల్దార్ తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**సిస్టమ్‌పై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోంది:**

చట్టం అందరికీ సమానంగా ఉండాలి. కానీ ఇలాంటివి వెలుగులోకి వస్తే సాధారణ ప్రజలకు మరో సందేశం వెళ్తోంది “ప్రభావం ఉంటే ఏ అక్రమ నిర్మాణం అయినా సులభం” అనే భావన. దీనివల్ల సిస్టమ్‌పై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోందని పౌరసంఘాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# అక్రమ నిర్మాణాలకు అడ్డగా తూము కుంట...

మొదటిపేజీ తరువాయి... సర్వే నంబర్ 334లో సాయినగర్ కాలనీ, వైట్ హౌస్ పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా భారీ నిర్మాణం కొనసాగుతుండగా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురపాలక సంఘం అనుమతి తీసుకున్న తర్వాతే నిర్మాణాలు చేపట్టాలి. కానీ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారం అక్రమ భవనాలు నిర్మించి ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం కలిగిస్తున్నారు. నోటీసులు ఇచ్చి కాలయాపన చేసి, భవనం పూర్తి అయిన తర్వాత అసెస్మెంట్ చేసి ఇంటి నంబర్ కేటాయించి ‘దండుకున్న’ పనికే పరిమితం అవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సామాన్య ప్రజలు మాత్రమే టీజీ–బిపాస్లో అప్లికేషన్ పెట్టుకుని అనుమతులు కోసం సతమతమవుతుండగా, భారీ షెడ్లు, భవనాల నిర్మాణదారులు మాత్రం నేరుగా అక్రమ నిర్మాణాల దారిపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గృహనిర్మాణ అనుమతికి టీజీ–బిపాస్‌లో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోపే సమాధానం ఇవ్వకపోతే, అనుమతి ఇచ్చినట్టే భావించి నిర్మాణాలు చేపడుతున్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అనుమతులు మంజూరు చేయాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం, విధానపరమైన జాప్యం చేసి, అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా అనుకూలిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా “మామూలు మత్తులో” జోగుతూ అక్రమ నిర్మాణదారుల కు వత్తాసు పలుకుతున్నట్టే ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఇలాంటి తెరచాటు అధికారులు ఉన్నంతకాలం అక్రమార్కులు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లే పరిస్థితి ఉంటుందని” ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇప్పటికైనా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని స్థానిక ప్రజానీకం కోరుతోంది.

**స్పందన లేని టిపివో:**

ఈ అక్రమ నిర్మాణాల అంశంపై వివరణ కోరేందుకు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ ను కలిసేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులో లేకపోయారు. ఫోన్‌లో సంప్రదించగా కూడా స్పందించలేదు.

# “ఉద్యోగుల ఐక్యతే బలం”

## – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

- ఎస్.టి.యు. జిల్లా అధ్యక్ష-కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, విఠల్
- రెండు సంవత్సరాల పదవీకాలం - ఆర్థిక కార్యదర్శిగా కృష్ణారెడ్డి







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,14): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్.టి.యు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా బి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఊరేల విఠల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్థిక కార్యదర్శి పదవికి వి. కృష్ణారెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఎస్. పాండురంగాచారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన వారి పదవీకాలం రెండు సంవత్సరాలు అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ మాట్లాడుతూ, “సంఘ బలోపేతం ద్వారా ఉద్యోగుల హక్కులను కాపాడుకోవడమే కాక, ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్లడం కోసం ఎన్నికైన ప్రతి ఒక్కరు కృషి చేయాలి. సంఘం ఐక్యంగా ఉంటేనే ఉద్యోగులకు న్యాయం సాధ్యం అవుతుంది” అని పిలుపునిచ్చారు. జిల్లా కౌన్సిల ర్లుగా జి. సదాన ందం గౌడ్, జె. ప్రేమ్ కుమార్, రాధ జయలక్ష్మి, ఈ. కృష్ణారెడ్డి, డి. శిరీష, డి. విశ్వశాంతి, నీరజలు ఎన్నికయ్యారు. అదేవిధంగా, మేడ్చల్ జిల్లా ఉపా ధ్యక్షులుగా జి. అశోక్ కుమార్, సి.హెచ్. ధనుంజ య్, మజీద్ అలీ, కార్యదర్శులుగా చిన్నబాబు, రఘు తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# భావితరాలకు స్ఫూర్తి ప్రదాత

మొదటిపేజీ తరువాయి...

విధంగా ఉపన్యసించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బ్రిటిష్ పత్రికలు సైతం అభినందించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి మహోన్నత వ్యక్తి అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత, విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని, బడుగు బలహీన వర్గాలు చైతన్యవంతమై తమ హక్కుల కోసం పోరాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్, రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య, బందారి సాయి, జడ శ్రీనివాస్, సవరపు బయన్న, భరత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావంతో ఆసుపత్రులు వైద్యం అందించాలి...

## మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 14**

సేవాభావంతో ప్రజలకు ఆసుపత్రులు వైద్యం అందించాలని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా నెలకొన్న వసుందర హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వజ్రెష్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్,కొత్త చందర్ గౌడ్,రాసాల వెంకటేష్ సుమన్ నాయక్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్,నాయకులుకుర్రి శివ శంకర్,రాసాలు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలు రక్షించాలి

## • సంబురాలు అంబరాన్నంటాలి



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):**

వికారాబాద్,కళల ద్వారా మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను రక్షించాలని సంస్కారభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రం సిద్దార్థ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు గౌడుగు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సంస్కారభారతి జాతీయ స్థాయిలో పనిచేస్తుందని, అంతరించిపోతున్న కళలు కాపాడుకోవాలి, భవిష్యత్ తరాలకు సంస్కారభారతి వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని సూచించారు. రాబోయే నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం సంస్కారభారతి బతుకమ్మ సంబురాల గోడ పత్రికను ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా మండలి అధ్యక్షులు టి. రాజు, సంస్కార భారతి కార్యదర్శి టి. ప్రభాకర్, ఉపాధ్యక్షులు భూపాల్, ఆనంద్, విశ్వనాథం రాఘవేందర్ గుప్తా, సంజీవ్, ప్రదీప్, మ్యాడం దత్తు, ఆర్. శ్రీనివాస్, నవీన్, బి. మంజుల, మమతా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
15 సెప్టెంబర్ 2025

# మహేశ్వరంలో సేవా పక్వాడా కార్యశాల

● ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలి

● బీజేపీ రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు14):** తెలంగాణ విమోచన దివోత్సవాని ఘనంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని దుబ్బచర్ల గ్రామంలో బీజే పీ మండల శాఖ అధ్యక్షులు తెల్గమల్ల యాదిష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపుమేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం మండల స్థాయి కార్యక్రమలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్.. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించకోవాలని,హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసేలా,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించిందని అన్నారు. ఈ చరిత్రను కొత్త తరాలకు చేరేల ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన , తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి ,సేవాపక్షం ఉస్తావాల జిల్లా కన్వీనర్ అనంతయ్య గౌడ్,మండల సేవాపక్షం కన్వీనర్ సిద్దోజు మాధవ చారి,కో కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యనాయక్,మంత్రి ముత్యం,కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బుగ్గని ముత్యం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూన్న కడారి జంగయ్య యాదవ్



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేస్తా

- మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్లార్



**మహేశ్వరం, మేజర్ మ్యాన్(సెప్టెంబరు14) :** జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేస్తానని, అన్ని వేళం వారికి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ నెల 26న కందుకూరులో జరుగనున్న టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలకు రావాలని ఆహ్వానించేందుకు ఆదివారం నాడు ఆయన నివాసానికి వచ్చిన జర్నలిస్టు సంఘం నాయకులతో ఆయన కాసేపు ముచ్చటించారు. జిల్లాలోని జర్నలీస్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సంఘం నాయకులను అడిగి తెలుసుకున్న కేఎల్లార్... జర్నలిస్టులకు అవసరమైన తోడ్పాటును అందిస్తానని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వం నుండి అందాల్సిన కనీస సౌకర్యాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే జర్నలిస్టులు అనుకోని ప్రమాదాల బారిన పడ్డప్పుడు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాధ భీమాను కల్పించేందుకు తాను వ్యక్తిగతంగా కృషి చేస్తానని కేఎల్లార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు చిలివేరు సురేష్, మైల సైదులు, శేరీబాయి గణేష్, చంద్రశేఖర్, టీడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం డివిజన్ నాయకులు, పీసీసీ కార్యదర్శి ఏనుగు బంగారెడ్డి, నియోజవర్గ నాయకులు దేవ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కెఎల్ఆర్

కందుకూరు ,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 14):

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదవారికి ఆర్థికంగా ఎంతో ఉపయోగపడతాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం నేదునూరు గ్రామానికి చెందిన ఆనెగోని రవీందర్ గౌడ్ 60 వేలు , బద్దుల మహేందర్ యాదవ్ 59 వేలు, గంగుల స్రవంతి 60 వేలు, మల్దేవి మమత 30 వేలు, రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదివారం తుక్కు గూడ ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగుతాయి అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి,కందుకూరు మండలం ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, పిఎసిఎస్ డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట అమరేందర్ రెడ్డి,ఇంద్రకంటి రాకేష్ గౌడ్,వరికుప్పల బాబు, అంకగల్ల దర్శన్,గడిగ రాములు గౌడ్, పడమటి సురేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ నీరటి నాగరాజు,మైనారిటీ అధ్యక్షులు యండి పర్వేజ్, నాయకులు దేవరకొండ రాములు, యండి అజారుద్దీన్, గుమ్మడి సాయి కిరణ్ రెడ్డి, ఆనేగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెక్కుల పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి.

# కేశంపేట రెడ్డి సేవా సమితి కార్యవర్గం ఎన్నిక



**కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):** కేశంపేట గ్రామ రెడ్డి సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా తలసాని మోహన్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా తలసాని రాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా తలసాని ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బండ వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా తలసాని లక్ష్మారెడ్డి, సభ్యులుగా పురుషోత్తంరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రమణారెడ్డి, హరికిషన్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యెన్నం శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సేవా సమితి మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి స్థల విరాళం

● హర్షం వ్యక్తం చేస్తూ

**అభినందించిన సంఘం నాయకులు**

**మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14) :**

మండలంలోని నోముల గ్రామంలో నిర్మించనున్న కంఠమహేశ్వర దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఈరమల్ల బాల్‌రాం గౌడ్ తన స్వంత స్థలం ఆరు గుంటల భూమిని ఆలయ నిర్మాణానికి ఇవ్వనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం నోముల గ్రామంలో జరిగిన సమావేశంలో ఈరమల్ల బాల్‌రాం గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. సుమారు రూ. 20 లక్షల తన భూమిని కంఠమహేశ్వర దేవాలయ నిర్మాణానికి ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం ఏర్పడుతుందన్నారు. అందరూ సన్మార్గంలో నడవాలని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బాల్‌రాం గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర సంఘం గౌరవ అద్యక్షులు దూసరి సదానందం గౌడ్, ఉపాధ్యక్షులు దండు బుచ్చయ్య గౌడ్, కార్యదర్శులు దుబ్బాకుల వెంకట స్వామి గౌడ్, ఈరమళ్ల కన్నమ్మ, దండు సువర్ణ, సంఘం సభ్యులు ఈరమళ్ల నరసింహ గౌడ్, శివయ్య గౌడ్, చెరుకు బుగ్గయ్య గౌడ్, దండు ఉప్పలయ్య గౌడ్, బాలయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, దూసరి చెన్నయ్య గౌడ్, దూసరి బాస్కర్ గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్, ఈరమళ్ల జంగయ్య గౌడ్, దండు నరసింహ గౌడ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, దండు రమేష్ గౌడ్, దండు సంతోష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి స్థలాన్ని రాసిస్తున్న దాత బాల్‌రాం గౌడ్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):**

కేశంపేట ఉన్నత పాఠశాల 2000–2001 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని బీఎస్‌వై గార్డెన్‌లో ఘనంగా ఆత్మీయ సమేళనాన్ని జరుపుకున్నారు. బ్యాచ్ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు స్వరాజ్‌బాబు, రవీందర్‌రెడ్డి, శశిధర్, వెంకట్‌రెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, నర్సయ్య, దివాకర్, ఖాజామోహినోద్దీన్‌లను విద్యార్థులు ఘనంగా సన్మానించి వారికి పాద పూజలు చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులు తాము జీవితంలో సాధించిన విజయాలు, ప్రస్తుతం చేస్తున్న పనులను చెప్పి పరిచయాలను చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆట, పాటలతో సమ్మేళనాన్ని సంతోషాల నడుమ జరుపుకున్నారు. బ్యాచ్‌లో చదువుకున్న విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిరపడి ఒకే వేదికపై కలుసుకోవడంపై వారికి విద్య నేర్పిన గురువులు, విద్యారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, పాండుగౌడ్, రొయ్యల అంజయ్య, కోట రాజు, కోట చందు, ఉడుత హరికృష్ణ, ఉడుత బాలకృష్ణ, జావీద్, ఢిల్లీ మల్లేష్, కోటేశ్వర్, నర్సింహ్మానాయక్, నర్సింహ్మాచారి, సి.యాదయ్య, సంతోష్, ఎస్.రాజు, అనంతగిరి, డి.కిషోర్, రవి, డి.శ్రీకాంత్, జమీల్‌ఖాన్, దొబ్బల శ్రీను, బైరమోని మల్లేష్, కార్తీక్‌రెడ్డి, వేణుచారి, రియాజ్, చిరంజీవి, ఉస్మాన్, ఆసీఫ్, సలీం, హాజీ, స్వాతి, లావణ్య, ప్రవీణ, లక్ష్మీదేవి, వరమ్మ, రమాదేవిలతో పాటు మరి కొందరు విద్యార్థులు పాల్గొన్నారు.

# పనిచేయని సీసీ కెమెరాలు...

● పట్టించుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** మేడ్చల్ మండలంలోని రెండు ప్రధాన మున్సిపాలిటీల పరిధిలో కొన్ని సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారిపోయాయి. ఏర్పాటు చేసినప్పటి నుంచి వాటి నిర్వహణకు సంబంధించిన చర్యలు సరిగా లేకపోవడంతో ప్రస్తుతం చాలావరకు కెమెరాలు పనిచేయని స్థితిలో ఉన్నాయి.

గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఈ కెమెరాలను అప్పట్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమల సహకారంతో ఏర్పాటు చేసి, పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశారు. అయితే నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో మున్సిపాలిటీలకు ఇది భారంగా మారింది. కెమెరాలు పనిచేయడానికి అవసరమైన ఇంటర్నెట్, సాంకేతిక నిర్వహణకు అయ్యే ఖర్చులు మరియు వివిధ పరిస్థితుల కారణంగా అవి మరుగునపడ్డాయి.

పోలీసులు చెబుతున్నట్లుగా "ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అంటారు". అలాంటి కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో ఆకతాయిల చేతిలో కెమెరాలు ధ్వంసమైన దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి.

నూతన్‌కల్, బండ మాదారం, రాయిలపురం వంటి గ్రామాలతో పాటు మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నేరాల నియంత్రణ, కేసుల త్వరిత పరిష్కారం కోసం సీసీ కెమెరాలు ఎంతో ఉపయుక్తమని అనుభవం చెబుతోంది. అందువల్ల గ్రామాల్లోని యువత వినాయక మండపాల ఏర్పాటులో చూపిన ఉత్సాహాన్ని పోలి, అధికారులు-ప్రజాప్రతినిధులతో సమన్వయంతో సీసీ కెమెరాల పునరుద్ధరణకు ముందుకు రావాలని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం పనిచేయని అన్ని కెమెరాలను పరీక్షించి, వెంటనే సరి చేయాలని నూతన్‌కల్, బండ మాదారం, రాయిలపురం సహా మండలంలోని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.


నూతనకల్ గ్రామంలో పనిచేయని సీసీ కెమెరా


రాయిలాపూర్ గ్రామంలో వాడుకలో లేని సీసీ కెమెరాలు


బండ మాదారంలో ఆకతాయిల చేతిలో ధ్వంసమైన కెమెరా సెట్ అప్ బాక్స్


దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఖుషి గార్డెన్‌లో కనకదుర్గ గుడి నవరాత్రులు సందర్భంగా మాజీ చైర్మన్ చంద్రారెడ్డిని ఆహ్వానించారు. ఆలయ కమిటీకి 7500 చెందాను చంద్రా రెడ్డి అందించారు....

**కీసర,మేజర్ న్యూస్:**

## మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో హిజామ, రక్తదాన శిబిరం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 14):** మొహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కొడంగల్ పట్టణంలోని జామే మస్జీద్‌లో ఉచిత హిజామ, రక్తదాన శిబిరం నిర్వహించారు. మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో మస్జిద్ కమిటీ సహాయ సహకారాలతో నిర్వహించిన హిజామ, రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యులు సాకేత్ సర్టిఫికేట్‌లు అందించారు. మనిషిలో ఉన్న చెడు రక్తం వైద్యుల సలహా, సూచనలతో వారి పర్యవేక్షణలో తీసే చెడు రక్తాన్ని హిజామ అంటారని మైనారిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 14):** కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత, బొంరాస్‌పేట్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు యేసురత్నం, బాకారం మల్లయ్యను లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడంగల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించింది. ఈ సందర్భంగా ఆదివారం మహబూబ్‌నగర్‌లో ఉత్తమ ఉపాధ్యాయులు యేసురత్నం, బాకారం మల్లయ్యను డిస్ట్రిక్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించి సర్టిఫికేట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మండల పరిషత్‌కు తరలించాలి

● ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉండగా.. అద్దె భవనంలో కొనసాగడం దారుణం ● వెంటనే నిర్ణయం తీసుకోవాలని మాజీ ఎంపీపీ పల్లె సీతారాములు గౌడ్ డిమాండ్

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 14):** మూడు దశాబ్దాలుగా అద్దె భవనంలోనే కొనసాగుతున్న శామీర్‌పేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వెంటనే మండల పరిషత్ కార్యాలయానికి మార్చాలని మాజీ ఎంపీపీ పల్లె సీతారాములు గౌడ్ డిమాండ్ చేశారు.

ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ –"30 ఏళ్లుగా అద్దె భవనంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయం నడుస్తోంది. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే విస్తారమైన పార్కింగ్, అదనపు షట్టర్లు వినియోగించుకోవచ్చు. దీంతో ప్రజలకు సౌకర్యం కలుగుతుంది, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది" అని పేర్కొన్నారు. అలాగే, రెండేళ్ల క్రితం దాతల నుంచి రూ.30 లక్షల విరాళాలు సేకరించి శామీర్‌పేట్ దర్గా సమీపంలోని ప్రభుత్వ భూమిపై నిర్మించిన భవనం ఇప్పటికీ ఖాళీగా వృథాగా ఉండటం తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల డబ్బుతో నిర్మించిన భవనాన్ని ఉపయోగించకుండా వదిలేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.



ప్రైవేట్ ప్రభావం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించిన ఆయన, "ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉండగా, అద్దె భవనంలో కొనసాగించడం వెనుక లాభాలేమిటి?" అని నిలదీశారు.

ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, శామీర్‌పేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని పల్లె సీతారాములు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# 'తోటి స్నేహితుడి కుటుంబానికి అప్పన్న హస్తం'

● స్నేహని కన్న మిన్న లోకాన లేదురా అంటూ చాటి చెప్పిన పదవ తరగతి బ్యాచ్, స్నేహితులు స్నేహితుని కుటుంబానికి అండ

**బొంరాస్ పేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14 )** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అన్న మాటను నిజం చేస్తూ, తమ తోటి పదవ తరగతి 2007,2008 సంవత్సరం విద్యార్థులు నిజం అనే మాటకు నిదర్శనంగా నిలిచారు.మండల పరిధిలోని మెట్ల కుంట గ్రామానికి చెందిన,గురుదొడ్ల నర్సింలు లక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు గురుదొడ్ల కృష్ణ,, ఏసి మెకానిక్‌గా హైద్రాబాద్‌లో పనిచేస్తూ భార్య పూజా కూతురు నిత్యశ్రీతో కల్సి జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో నెల 10న రోజువారి పనిలో భాగంగా పేట్ బషీరాబాద్ పరిధిలోని దేవర యాంజిల్‌లోని జయదర్శని కాలనీలో నూతన నిర్మాణ భవనంలో ఏసీ మెకానిక్ పని చేస్తుండగా మృతుడు కృష్ణ (30) కో అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి ప్రమాదానికి గురై బిల్డింగ్ పై నుండి కింద పడి మృతి చెందాడు.దీంతో ఆ కుటుంబం జీవనాధారం కోల్పోయింది. ఈ ఘటన తమ తోటి స్నేహితుడు విద్యుత్ ఘటనకు గురై అకాల మరణం చెందాడని విషయం తెలుసుకున్న తమ తోటి కలిసి చదువుకున్న 2007, 2008 పదవ తరగతి చెల్లించి పోయారు.





ఆపన్న హస్తంగా తమ వంతు సహాయం అందించాలని తోటి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలనుకున్నారు. అనుకున్నది తడువుగా ఆదివారం మెట్లకుంట గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి మృతి చెందిన ఘటన, కుటుంబ ఆర్థిక స్థితిగతులు అడిగి వివరాలు తెలుసుకొని పరామర్శించారు. మృతుడు కృష్ణతో కలిసి గడిపి క్షణాలను గుర్తుచేసుకొని అకాల మరణం బాధాకరమని బాధపడ్డారు. మృతుని కుటుంబానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మేమున్నామని భరోసా కల్పిస్తూ, తమ వంతు సహాయంగా.మేమున్న మంటూ భరోసా గా 60,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్నేహితుడి భార్య పూజకు అందించి కుటుంబానికి అండగా నిలబడ్డారు. నగదు రూపంలో 50000/- వేలు, మరో 10,000/- స్నేహితుడి కూతురు చిన్నారి నిత్యశ్రీ భవిష్యత్ కై చిన్నారి పేరున పోస్టాఫీసు లో 15 సంవత్సరాలు పిక్స్ డిపాజిట్ చేసునట్లు మృతిడి స్నేహితులు తెలిపారు.ఏ ఆపద వచ్చిన ఎప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని మృతుడి కుటుంబానికి వారు భరోసా కల్పించారు.




శ్రీచండీశ్వర్ నగర్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ పాషా, నేతాజీ నగర్ కమిటీ, శ్రీ చండీశ్వర్ నగర్ ప్రెసిడెంట్ మెరుగు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.....

**కీసర,మేజర్ న్యూస్:**

# పట్టణ కేంద్రంలో ఘనంగా మిలాదున్ నబి వేడుకలు: ముస్లింల భారీ ర్యాలీ





**ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14 ):** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆమనగల్లు పట్టణంలో ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు జామియా మజీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీకి ముస్లిం మైనార్టీలు , ఆ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం మైనార్టీ పెద్దలతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం శ్రీశైలం, హైదరాబాద్ జాతీయ రహదారిపై నారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు,

మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబి వేడుకలను జరుపుకుంటున్నట్లు వారు వివరించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ జానకిరామి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై వెంకటేష్, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మాసూమ్, సయ్యద్ ఖలీల్, గౌస్ మయినుద్దీన్, జబ్బార్,రజాక్, జలాల్ ,అఫ్జల్, ఎంఏ పాషా, నయుం, అజహర్, వహీద్, ఫరూక్,అబూ, అమీర్ పాషా, అబ్బాస్, అలీమ్ , కలీం, హఫీజ్ నూర్ ముస్తఫా నౌ జవాన్ కమిటీ సభ్యులు అహ్మద్, అసద్, అఫ్రోజ్, గౌస్, ఫిర్దోజ్, ఫహాద్, ఆఫ్రిది, అక్బర్, ఇమ్రాన్, సోహెబ్, సోహెల్, సమీర్, సల్మాన్, ముదస్సిర్, సోను, పాషా, ముజామిల్, రేహాన్, హనీఫ్, ఇద్రేస్ , అబెద, ముబాశిర్ తదితరులు ఉన్నారు.




# ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి

**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)** ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ శాంతినగర్ కాల్ మీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవాలయంలో గణనాథుడి ఆలయ నిర్మాణం ప్రారంభత్సవ కార్యక్రమంలో పూలపల్లి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేయించాను అని వెల్లడించారు. భగవాన్ నామ స్మరణతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు.

అనంతరం ఆయన శాంతినగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో



నూతనంగా నిర్మించబోతున్న గణనాథుడి ఆలయ నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రతినిధి రాజిరెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు హైదర్షాకోట్ శాంతి నగర్ కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో దేవాలయం ప్రాంగణంలో గణపతి ఆలయ నిర్మాణం మరియు ప్రారంభోత్సవం అనే విషయాల గురించి చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి గారు, నాయకులు రాజిరెడ్డి గారు, ఆలయ కమిటీ సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడికి కడ్తాల్ కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



డిసిసి అధ్యక్షుడిని సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**కడ్తాల్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 14):** రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిని ఆదివారం కడ్తాల మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ , కాంగ్రెస్ నాయకులతో కలిసి హైద్రాబాద్‌లో డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిని శాలువాలతో సత్కరించి పూలమొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. డిసిసి అధ్యక్షుడిని కలిసి సత్కరించినవారిలో కాంగ్రెస్ నాయకులు బీచ్యానాయక్, చేగూరి వెంకటేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, కడ్తాల్ మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్‌రాజు, కాంగ్రెస్ నాయకులు కడప వెంకటేష్, రమేష్ నాయక్, తదితరులు ఉన్నారని మండల కాంగ్రెస్ నాయకులు వివరించారు.

# చిన్నారులకు ఆటల పాటలు ఎంతో ముఖ్యం

● కెఎల్ఆర్ ● రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభం



స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన కెఎల్ఆర్

**మహేశ్వరం,మేజర్న్యూస్ (సెప్టెంబరు 14):** చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లోరంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. వయస్సు 6 అండర్ 18. విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, గంగుల ప్రభాకర్‌రెడ్డి, శివగంగ ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహ్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజు గౌల్లూరి



చల్లా నర్సింహ్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజు గొల్లూరి

**మహేశ్వరం,మేజర్న్యూస్(సెప్టెంబరు 14):** రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి జన్మదిన సందర్బంగా ఆదివారం కర్మన్‌ఘట్ పార్టీ కార్యాయలంలో ఆయనకు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాజుగొల్లూరి శాలువా కప్పి శుభాకాంక్షులు తెలిపారు.

# సేవా పక్షంగా మోడీ జన్మదిన కార్యక్రమాలు

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి




**మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14) :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా వారం రోజుల పాటు సేవా పక్షంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అద్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్షం, కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు.. సెప్టెంబర్ 17వ తేదిన విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ జెండాను ఎగురవేసి శ్రమదాన కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా వారం రోజుల పాటు గ్రామాలలో సేవా కార్యక్రమాలు శ్రమదాన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి వెళ్లాలని లచ్చిరెడ్డి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, చివిరాల పాండు, మండల ప్రధాన కార్యదర్శి కారింగ్ రాజు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, నాయకులు మెందు వెంకట్‌రెడ్డి, యాట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం

### వికారాబాద్ సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)**: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని వికారాబాద్ సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ తెలిపారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు.

కాంగ్రెస్ వచ్చి 21 నెలలు కావోస్తున్న రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరు ప్రజలకు ఆరు గ్యారంటీ అంటూ చెప్పుకుంటు న్నారు ఆరు గ్యారెంటీలు దేవుడెరుగు ప్రజల ప్రాణాలకు గ్యారంటీ లేదు కాంగ్రెస్ పాలనలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే గ్రామాలలో ధైర్యంగా పని చేయాలని గ్రామ కమిటీ సోషల్ మీడియా అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో జనరల్ సెక్రెటరీ శివ కుమార్, మైనార్టీ అధ్యక్షులు గాయాజ్, ఎస్సిసిఎల్ అధ్యక్షులు శ్రీనివాస్, బిసిసిఐ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఎస్టిఎల్ అధ్యక్షులు మహిపాల్ నాయక్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14): రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురసాని సురేందర్ రెడ్డి, గంగాపురం లక్ష్మీనరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదేశానుసారం ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ అధ్యక్షతన గుమ్మడవెల్లి, మాదాపురం, కొలను గూడ గ్రామాలలో పార్టీ సమావేశాలు నిర్వహించి,పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు నూతన గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకున్నారు. గుమ్మడవెల్లి అధ్యక్షునిగా అచ్చన తిరుపతి, యూత్ అధ్యక్షులుగా తాళ్ల ప్రవీణ్, మాదాపురం గ్రామ శాఖ అధ్యక్షునిగా చేగూరి బుగ్గ రాములు, యూత్ అధ్యక్షులుగా మంద ప్రభాకర్ లను ఎన్నుకున్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సురేందర్ రెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి లు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేసి సర్పంచులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పొట్టి ఆనంద్ మేఘనాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి,జ్యోతి శేఖర్ గుప్తా,మస్కు బాబు, జంగయ్య ప్రధాన కార్యదర్శి దేవీలాల్, యూత్, సోషల్ మీడియా అధ్యక్షులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు తాంద్ర ఇందిరా దేవేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గయ్యాని సామయ్య, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ భద్రయ్య, పల్స మల్లయ్య, అచ్చన పాండు, మాదాపురం కుమార్, మహేందర్ భాస్కర్,యాదగిరి, ప్రవీణ్, కొలనుగూడ మాజీ సర్పంచ్ గణేష్, బీరప్ప, వేణు, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, యూత్ అధ్యక్షులు బాలకృష్ణ, లేమూర్ సీనియర్ నాయకులు జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో స్థిరపడ్డవారు లయన్స్ క్లబ్‌లో చేరాలి

### ● లయన్ జిల్లా గవర్నర్ డా. జి మహేంద్ర కుమార్ రెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14 ): జీవితంలో స్థిరపడ్డ వారు లయన్స్ క్లబ్‌లో చేరాలని లయన్ జిల్లా గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల "శిక్షక్ వందనం" కార్యక్రమంలో భాగంగా దాదాపు 150 మంది ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు రజో, తమో గుణాలు విడిచి సత్వ గుణ సంపన్నులై ఉండి, నిర్మలమైన జ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా తయారు చేయాలని సూచించారు. ఏ లాభాపేక్ష లేకుండా సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ లలో టీచర్లు తప్పకుండా చేరాలని, జీవితంలో స్థిరపడ్డవారు లయన్స్ క్లబ్ లో చేరి సేవలు అందించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ , మృణాళిని, ఉపాధ్యాయులు పి. ఎల్లయ్య, వసుంధర లను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ భీమ్ రెడ్డి రామ్ రెడ్డి , టీచర్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## బొంపల్లిలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



బొంపల్లిలో మహ్మద్ ప్రవక్త జన్మదినం నిర్వహిస్తున్న మైనార్టీ నేతలు

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)**: మిలాద్ ఉన్ నబి వేడుకలు మండలంలో మైనార్టీ నేతలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామం గ్రామ మైనార్టీ నేతల ఆద్వర్యంలో మిలాద్ ఉన్ నబి సంబురాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలందరికి అన్నదానం చేసి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. జామియా మసీదు నుంచి గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించి మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ... మహ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు, వారి మార్గంలో ప్రతి ఒక్కరు పయనిస్తూ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్ధించాలని సూచించారు. మహ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్ధకం చేయాలని కోరారు.



## శ్రీరంగవరం గ్రామంలో రామాలయ నిర్మాణానికి శ్రీకారం

● గ్రామస్తుల చందాలతో 40 లక్షలు

● ట్రస్ట్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభం



మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 14): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో శ్రీరామాలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు వచ్చారు. ఆలయ నిర్మాణం కోసం గ్రామ పెద్దలు, యువకులు సమష్టిగా కృషి చేసి రూ.40 లక్షలు చందాల రూపంలో సేకరించారు. ఈ నిధులతో "శ్రీరంగవరం శ్రీరామభక్త హనుమాన్ సేవా చారిటబుల్ ట్రస్ట్" ను ఏర్పాటు చేసి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయానికి స్లాబ్ వేయడం పూర్తి కాగా, రామాలయ నిర్మాణం ద్వారా గ్రామానికి ఆధ్యాత్మిక శోభ పెంపొందడమే కాకుండా, భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మురళీధర్, దాది వెంకటేష్, నాగారం రాజు, మాస నాగ మల్లేష్, తలారి ప్రవీణ్, తలారి జగదీష్, జిన్నారం కృష్ణ, దాది మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను విద్యకు దూరం చేస్తారా..

● ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14)**: తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ చెల్లించకుండా విద్యకు దూరం చేసే కుట్ర జరుగు తున్నది, బకాయిలు చెల్లించడం లేదు అని యాజమాన్యాలు కళాశాలలు మూసివేస్తాము అని అంటుంటే విద్య శాఖ మంత్రిగా ఉన్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ఏం చేస్తున్నారాని ప్రశ్నించారు. వెంటనే బకాయిలో ఉన్నా ఫీజు రియాంబర్స్మెంట్ చెల్లించాలని, హాస్టల్ లలో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం ఫీజు రియాంబెర్స్మెంట్ చెల్లించకపోవడం ఏంది అని ప్రశ్నించారు. వెంటనే చెల్లించని యెడల రాష్ట్రంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం రాష్ట్రం బంద్ కు పిలుపునిస్తాము అని అన్నారు.

# 150 కేజీల బెల్లం, 15 కేజీల పట్టిక స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14) : దసరా పండుగను పురస్కరించుకొని నాటుసారకు ఉపయోగించే మూడు బ్యాగులల్లో ఒక్కొక్క బ్యాగు లో 50 కిలోల చొప్పున బెల్లం అక్రమంగా తరలి స్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ బద్య నాథ్ చౌహన్ తెలిపారు. ఆయన తెలిపిన విరాలు ఇలా ఉన్నాయి ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధి లోని తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల, ఆమనగ ల్లులో ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి ఆమనగల్లుకు బెల్లం, పట్టిక సంచులు వస్తున్నాయ

## ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహన్

నే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌హెచ్‌ఓ ఆమనగల్లు టీం, ఎస్‌టిఎఫ్‌బిటీం, సిబ్బందితో కలిసి పట్టణంలోని బస్ స్టాప్ దగ్గర తనిఖీలు నిర్వహిస్తుండగా తెల్లని 3 బ్యాగుల్లో ఒక్కొక్క దాంట్లో 50 కేజీల చొప్పున, మొత్తం 150 కేజీలతో అనుమానస్పదంగ నిలబడి ఉన్న ఓ మహిళను అదుపులోకి తీసుకొని. వాటిని సోదా చేయగా బెల్లం, పట్టిక, 15 కేజీల అల్లం ను స్వాధీన పరుచుకొని ఆమెను అరెస్ట్ చేసి మూడు బ్యాగుల్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వివరించారు. నాగర్ కర్నూలు జిల్లా, అమ్రాబాద్ మండలం ఎస్టి కాలనీకి చెందిన ఎల్లమ్మగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా నల్ల బెల్లం , బెల్లం పొడి, ఆర్ఎస్ బెల్లం ముద్దలు, విప్పపువ్వు పెద్ద మొత్తంలో, రాబోవు దసరా పండుగ కోసం నిల్వ చేసుకున్న, సారా తయారీ కోసం వినియోగించిన, అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఫామ్ హౌస్లలో, ఫంక్షన్ హాల్లో మద్యం అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేని వాటిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. దాడుల్లో ఎస్సై బాలరాజ్, పోలీసు సిబ్బంది సురేష్, శ్రీను, శ్రీజ పాల్గొన్నారు.

# 16వ శామీర్‌పేట్ జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్

● అండర్-14, అండర్-17 విభాగాల్లో విద్యార్థులకు అవకాశం ● తెల్లటి క్రీడా దుస్తులు, సర్టిఫికెట్‌తో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలి: జోనల్ కార్యదర్శి సత్తిరెడ్డి



శామీర్‌పేట్, మేజర్ న్యూస్, సెప్టెంబర్, 14: ఉమ్మడి శామీర్‌పేట్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 16వ క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తు న్నట్లు జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బొమ్మరాసి పేటలోని శాంతినికేతన్ విద్యాలయంలో ఈ సెలక్షన్స్ జరుగుతాయని ఆయన వివరించారు. ప్రతి పాఠశాల నుండి అండర్-14 విభాగంలో 5 మంది, అండర్-17 విభాగంలో 5 మంది విద్యార్థులను పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

అండర్-14 కేటగిరీలో పాల్గొనే విద్యార్థులు 01-01-2012 తర్వాత జన్మించినవారై ఉండాలని, అండర్-17 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 01-01-2009 తర్వాత జన్మించినవారై ఉండాలని స్పష్టంచేశారు.

ఈ క్రికెట్ సెలక్షన్స్‌లో పాల్గొనే విద్యార్థులు ఎలిజిబిలిటీ సర్టిఫికెట్‌తో పాటు తెల్లటి క్రీడా దుస్తులు, షూస్, క్రికెట్ కిట్లతో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు మంగళవారం ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని గుర్రం సత్తిరెడ్డి సూచించారు.

మరిన్ని వివరాలకు – మదన్ మోహన్ రెడ్డి : 92461 990425 గోపాల్ చారి : 94901 48731 , నరేష్ : 96665 91551 సంప్రదించవచ్చని తెలిపారు.

# ధ్యానం తోనే మానసిక ప్రశాంతత

## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సతీమణి జమున



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,14): ధ్యానం అనేది ఒక కులానికి, మతానికి, ప్రాంతానికి చెందినది కాదని మనసుకు సంబం ధించిందని, ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. ఆదివారం తుంకుట పురపాలక సంఘం పరిధిలోని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, శ్రీ రామచంద్ర మిషన్ కోఆర్డినేటర్ అర్చన, మేనేజర్ సత్యేంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం లో ఒక రోజు ధ్యానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ ధ్యానోత్సవంలో ఉమ్మడి శామీర్ పేట మండలం లోని లక్ష్మాపూర్, మూడు చింతల పల్లి, కేశవరం జగన్ గూడ, లాల్ గాడి మలక్ పేట, అద్రాస్ పల్లి, అలియాబాద్, పొన్నాల్, బొమ్మరాసిపేట తదితర గ్రామాలకు చెందిన 300 మంది ఈ ధ్యానంలో పాల్గొన్నారు. అనంతరం ధ్యాన కేంద్రంలో కోఆర్డినేటర్ అర్చన, ఆశ్రమ మేనేజర్ సత్యేంద్ర ప్రకాష్ లు మాట్లాడుతూ,.. ఈ ధ్యానం పొందడానికి తూముకుంట పురపాలక సంఘం లోని శ్రీ రామచంద్ర మిషన్ లో సంప్రదించాలని సూచించారు. మూడు రోజులు ధ్యానంలో పాల్గొనాలని, ఈ ధ్యాన్ని ఉచితంగా నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి పురపాలక సంఘం బిజెపి అధ్యక్షులు తిప్పెట్ల నరేందర్ గౌడ్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, జగన్ గూడ మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, స్వీకర్లు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావుల మోటార్ల వైర్ల దొంగతనం

● రెండు నెలల్లో మూడోసారి - రైతులకు తీవ్ర నష్టం



మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 14): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి లోని డబల్‌పూర్, నూతనకల్ గ్రామాల రైతులు వరుస దొం గతనాలతో ఇబ్బం దులు ఎదుర్కొంటు న్నారు. అర్ధరాత్రి వేళల్లో వ్యవసాయ బావుల మోటార్ల కేబుల్ వైర్లను దొంగలు కత్తిరించి ఎత్తుకుపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు నెలల వ్యవధిలో ఇప్పటికే మూడుసార్లు ఈ దొంగతనాలు జరగడంతో రైతులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. బావులకు విద్యుత్ సరఫరా లేక పంటలకు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. దీనితో రైతులు ఆర్థికపరంగా మరింత ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.

తమను ఇలాగే నష్టపరుస్తున్న దొంగలను తక్షణమే పట్టుకుని, రైతులకు న్యాయం చేయాలని స్థానిక రైతులు పోలీసులను వేడుకుంటున్నారు.

# మున్నూర్ సోమారంలో నీటి సమస్యను పరిష్కరించాలి

● బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి



ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14): మండల పరిధిలోని మున్నూర్ సోమారం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆదివారం మున్నూర్ సోమారం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీరు రాకపోవడంతో ఊరి చివర ఉన్న చేతిపంపు నుండి నీటిని తీసుకొస్తున్నామని ప్రజలు తెలిపారు.ట్యాంకర్ ద్వారా నైనా నీరు సరఫరా చేయమని అడిగితే ట్రాక్టర్కు డీజిల్ లేదని అధికారులు చెబుతున్నారని ప్రజలు తెలిపారు.దీంతో తామే తలాకొన్ని డబ్బులు వేసుకొని డీజిల్ పోయించి నీటి ట్యాంకర్ ను తెచ్చుకున్నా మని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో మురుగునీరు రోడ్లపైనే పారుతుందని గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తీసుకువెళ్లడం లేదని, దీంతో విష జ్వరాలు వచ్చి ఇబ్బందులకు గురవుతున్నామని మండల నాయకులకు మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని ఫోన్ చేసి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అన్నారు.సమస్యను పరిష్కరించకుంటే మండల కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన అన్నారు.వీరి వెంబడి మైనార్టీ నాయకుడు ఆఫీస్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సిములు,మాజీ సర్పంచ్ రాములు,సీనియర్ నాయకుడు రాంచంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా వాహన డ్రైవర్ నిర్లక్ష్యంతో కార్మికుడి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14): కొత్తూర్ మండల పరిధిలోని రాయలసీమ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో హైడ్రా వాహన డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఈనెల ఆదివారం తెల్లవారుజావున 4గంటల సమయంలో ఇనుపరాడ్లు పడి అదే కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు మృతిచెందినట్లు కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం గయా జిల్లాకు చెందిన దీపక్ కుమార్ (33) అనే వ్యక్తి స్థానిక రాయలసీమ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో హైడ్రావాహన గైడ్ పనిచేస్తూ ఈనెల 14న విధులు నిర్వహిస్తుండగా హైడ్రా డ్రైవర్ సంతోష్ కుమార్ హైడ్రా వాహనంతో ఇనుప రాడ్లను లోడింగ్ చేసే సమయంలో హైడ్రా వాహనాన్ని నిర్లక్ష్యంగా పడుపడటంతో ఇనుప రాడ్లు దీపక్‌కుమార్‌పై పడి తీవ్ర గాయాలకు గురైనట్లు సి.ఐ వివరించారు. దీంతో ఘటనాస్థలం నుండి డ్రైవర్ సంతోష్‌కుమార్ పరారీ కాగా గమనించిన సూపర్‌వైజర్ దీపక్ కుమార్‌ను కార్మికులతో కలిసి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు, ఈ మేరకు మృతుడి సోదరుడు దరోగామాంజీ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- వైద్య శిబిరంలో 3958 మంది రోగులకు పరీక్షలు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల, పామెన, బస్తేపూర్, ఖానాపూర్, కౌకుంట్ల, రామన్నగూడ, తంగడపల్లి, రావులపల్లి కలాన్, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 12ఆసుపత్రుల నుంచి 64మంది వైద్యులు పాల్గొని వివిధ రోగాలకు సంబంధించి 3958మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా సేవసమితి సభ్యులు నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అన్ని రోగాలకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈకార్య క్రమంలో రంగారెడ్డి, చేవెళ్ల సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





# ప్రభుత్వాలు మారుతున్న తీరని మంచిరేవుల వంతెన సమస్య

- ఉస్మాన్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తడంతో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి
- నూతన వంతెనని కట్టి తమ ప్రాంతాన్ని కాపాడాలని అధికారులను కోరుతున్న ప్రవీణ్ ముదిరాజ్

గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13) నార్సింగ్ మున్సిపాలిటీ రోజు రోజుకి అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఈ ప్రాంతంలో ఎటు చూసినా ఆకాశాన్ని తాకే ఎత్తులో బహుళంతస్తుల నిర్మాణాలు ఉన్నాయి. నార్సింగి కోకాపేట్ ప్రాంతంలో ఒక్క నిమిషం ఆగి ఆ ప్రాంతాన్ని చూస్తే అసలు మన దేశంలో ఉన్నామా లేక విదేశాల్లో ఉన్నామా అనే విధంగా ఆ ప్రాంతం అభివృద్ధి చెందింది. అయితే ఇది నానెనికి ఒక ప్రక్క మాత్రమే. మరోపక్క ఇంకా రోడ్డు మౌలిక వసతులు లేక దీనస్థితిలో ఇక్కడి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామానికి గండిపేట్ జలాశయం గేట్లను తెరిచారంటే చాలు రాకపోకలు నిలిచిపోవలసిందే.... నార్సింగి నుండి మంచిరేవుల గ్రామానికి వచ్చే మార్గంలో మూసి నదిని దాటి రావాలి. ఈ నదిపై దశాబ్దాల క్రితం చిన్న వంతెనని నిర్మించారు. జలాశయం గేట్లు తెరిచిన ప్రతిసారి వంతెన పైనుండే నీటి ప్రవాహం వెళ్లడం వలన రాకపోకలు నిలిపి వేస్తుంటారు. ఇక మంచిరేవుల గ్రామం నుండి వేరే ప్రాంతానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్ళవలసిందే. ఎంతో అభివృద్ధి చెందుతున్న నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామం లో నూతన వంతెనని ఎందుకు నిర్మించడం లేదని అధికారులు ప్రశ్నిస్తున్న స్థానిక నాయకుడు ప్రవీణ్ ముదిరాజ్?. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉస్మాన్ సాగర్ జలాశయం 4 గేట్లు 4 అడుగుల ఎత్తు తెరవడంతో తమ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయన్నారు. దశాబ్దాల నుండి గండిపేట్ జలాశయం గేట్లు తెరిస్తే చాలు మంచిరువుల కు రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులకు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వంతెన పై నుండి రాకపోకలు నిలిచిపోవడం వలన విద్యార్థులు ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు రాష్ట్రంలోని మంత్రులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు వంతెనని వేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న తమ ప్రాంత అభివృద్ధి మాత్రం జరగడం లేదని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచిరేవుల గ్రామానికి నూతన వంతేనని నిర్మించాలని కోరారు.



# నేడు ఎమ్మెల్యే కసిరెడ్డిచే వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

- నాగిల్ల ఎస్సీ కాలనీలో రూ.10లక్షలతో చేపట్టే అండర్‌డ్రైనేజీ నిర్మాణానికి, జడ్‌పిహెచ్ఎస్‌లో టాయిలెట్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన
- అవురుపల్లి, నల్లవారిపల్లి శివారులోని కంఠమహేశ్వరస్వామి ఆలయం ఎదుట బోర్‌మోటార్ ప్రారంభ కార్యక్రమం
- ప్రజలు, పార్టీ శ్రేణులంతా హాజరై విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14): మాడ్గుల మండలంలో సోమవారం వివిధ అభివృద్ధి పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు నాగిల్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10లక్షల రూపాయలతో చేపట్టే అంతర్గత మురుగుకాల్వ నిర్మాణ పనులకు శంఖుస్థాపన అనంతరం నాగిల్ల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉదయం 11-30 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా మండల పరిధిలోని అవురుపల్లి, నల్లవారిపల్లి శివారులో నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి ఆలయం ఎదుట బోర్‌మోటార్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెల్లడించారు. ఆయా కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే పర్యటన వివరాలను ఆదివారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వివరించారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన వడ్డె మల్లేష్ (32) ట్రాక్టర్ డోజర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పనినిమిత్తం నక్కలపల్లి గ్రామం నుంచి చేవెళ్లకు బైక్‌పై వస్తుండగా ఫరా ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చేవెళ్ల నుంచి షాబాద్ వెళ్తున్న లారీని బైక్ ఢీకొట్టడంతో వడ్డె మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య నరిత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామాలాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

## – కాంగ్రెస్ యువనాయకులు శశిధర్‌గౌడ్



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):** గ్రామాలాభివృద్ధికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య నిరంతరం శ్రమిస్తున్నారని కాంగ్రెస్ యువ నాయకులు ముంఢ్రిక శశిధర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... నియోజక వర్గం అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే పాటుపడుతున్నారని తెలిపారు. చేవెళ్ల మండలానికి నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని గతంలో పలుమార్లు కోరగా సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల మండలానికి ప్రత్యేకంగా హెచ్ఎండీఏ నిధులు 9కోట్ల90లక్షలు మంజూరు చేశారని చెప్పారు. హెచ్ఎండీఏ నిధులతో పలు గ్రామాలతో ఎమ్మెల్యే సీసీ రోడ్లు, వీధి దీపాలకు శంకుస్థాపనలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో మండలానికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు.

# నార్సింగి మార్కెటింగ్ కమిటీ సర్వసభ్య సమావేశం



**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13)**నార్సింగి మార్కెట్ కమిటీ సమావేశం చైర్మన్ వేణు గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ అభివృద్ధిపై పలు తీర్మానాలను సభ్యులు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, డైరెక్టర్లు తలారి ప్రేమ్ కుమార్, లక్ష్మి శ్రీ కుమార్, బాలరాజ్, బాల్ రెడ్డి, మల్లేష్,సాదిక్, దవణాకర్,శ్రీకాంత్,శేఖర్, పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాద క్షతగాత్రుడి మృతి

**నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14):** నందిగామ మండల పరిధిలోని మినార్ దాబా ఎదుట హైదరాబాద్ – బెంగుళూరు జాతీయ రహదారిపై ఈనెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందినట్లు నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామపంచాయతి చింతగట్టుతాండకు చెందిన సభావత్ పాండు అనే వక్తి ఈనెల 13న ఉదయం 11-50 గంటల సమయంలో తమ తాండకు చెందిన సభావత్ రమేష్ బైక్‌పై బంధువుల తాండ అయిన ధన్‌సింగ్ తాండకు వెళ్తూ మార్గమధ్యంలోని జాతీయ రహదారిపై ఉన్న మినార్ దాబా ఎదుట బైక్ దిగి రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్ నుండి కర్నూల్ వైపు వెళ్తున్న ఏపి39టీటి 5526 నంబర్ గల బొలేరో వాహనం ఢీకొట్టి పాండు తీవ్ర గాయాలకు గురైనట్లు సి.ఐ తెలిపారు.

వెంటనే 108 అంబులెన్స్‌లో శంషాబాద్‌లోని ఆర్యాన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు 3గంటల సమయంలో మృతిచెందినట్లు సి.ఐ వివరించారు. ఈమేరకు మృతుడి భార్య సభావత్ కళ్యాణి ఫిర్యాదు మేరకు బొలెరో వాహన డ్రైవర్ కర్నూల్ జిల్లా తగ్గిల మండలం, జింపుల తాండకు చెందిన రామంజినాయక్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ వివరించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.